జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 25 | జనవరి | 2026 • పేజీలు : 3

# రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంచాలి

- నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం
- 'అరైవ్ - అలైవ్' కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య




**ఇల్లందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంచాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందులో రోడ్డు భద్రత మహోత్సవాలు, అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఇల్లందు బస్టాండ్ ఏరియాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధ్యతతో

మిగతా 2 లో...





# అభివృద్ధి చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇల్లందులో ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ఇల్లందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** ప్రజల ఆశీర్వాదాలతో నెలకొన్న ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 11, 14, 16, 17, 19 వార్డులలో రూ. 1.73 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి వల్లనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ మాదిరిగా మాటలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం కాదని తెలిపారు. అనంతరం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను మరో మూడు విడతలుగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్లు పులిగళ్ళ మాధవరావు, జానీ పాషా, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మండల రాము, జానీ, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, అరేం ప్రియాంక, వల్లాల మంగమ్మ, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న, నాయకులు గోచికొండ శ్రీదేవి, గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మెగా హెల్త్ క్యాంప్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం జడ్జి శివ నాయక్

**చర్ల, జనవరి 24: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం లింగాపురం పంచాయతీ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు మెగా హెల్త్ క్యాంప్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భద్రాచలం జడ్జి శివనాయక్ పాల్గొని మాట్లాడుతూ చర్ల మండలంలో ఉన్న ఏజెన్సీ ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం చేపించుకోలేని స్థితిలో ఉన్నారని అందుకే ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించటం జరిగిందని ఆయన అన్నారు. చర్ల మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఎంపీడీవో ఈదయ్య

మిగతా 2 లో...



# గంజాయి పట్టివేత

**బూర్గంపహాడ్, జనవరి 24 (ప్రజా జ్యోతి ):** ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడిన సంఘటన సారపాకలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని సారపాక పుష్కరవనం వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆ వ్యక్తులను విచారించగా ఖమ్మానికి చెందిన షేక్ సాధిక్, బోనకల్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి, బెజవాడ గోపిలుగా చెబుతూ గంజాయిని డొంకరాయి నుంచి ఖమ్మానికి అక్రమంగా తరలిస్తున్నట్లు చెప్పడంతో వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ ముగ్గురితో పాటు ఉన్న మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి 3.2కిలోలు ఉంటుందని దీని విలువ రూ.1.63లక్షలు అని తెలిపారు. గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై నాగభిక్షం, కానిస్టేబుళ్లను ఎస్సై మేడా ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# మావోయిస్టుల సామాగ్రి స్వాధీనం




**చర్ల, జనవరి 24:(ప్రజాజ్యోతి):** చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని మద్దీద్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శనివారం మావోయిస్టులకు వ్యతిరేకంగా భద్రతా దళాలు నిర్వహిస్తున్న ఆపరేషన్ లో భారీ విజయం సాధించాయి. బందేపారా నీలండగు మధ్య అటవీ ప్రాంతంలో జరిగిన సోదాల్లో, మావోయిస్టులు దాచిపెట్టిన 16 ప్రెజర్ ఐఈడీలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఐఈడీలను బీర్ బాటిళ్లలో అమర్చి ఉండగా బీడీఎస్ బృందం అక్కడికక్కడే నిర్వీర్యం చేసింది. ఒక సోదా ఆపరేషన్ సందర్భంగా, డి ఆర్ జి బీజాపూర్, థానా మద్దీద్ సి ఆర్ పీ ఎఫ్ 22వ బెటాలియన్ సంయుక్త బృందం నీలండగు బండేపారా మధ్య అటవీ ప్రాంతంలో భూగర్భంలో దాచిన స్టీల్ కంటైనర్లు ప్లాస్టిక్ బకెట్ల నుండి భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు మావోయిస్టు సామగ్రిని స్వాధీనం చేసుకుంది . ఇందులో 784 జెలటిన్ స్టిక్స్ (సుమారు 100కిలోలు), 03కట్టల కార్డెక్స్ వైర్, సుమారు 350 మీటర్ల నల్లటి యూనిఫాం వస్త్రం, 01 కిలోల గన్ పౌడర్, 04 వాకీ-టాకీ ఛార్జర్లు, 04 బ్యాటరీలు, 02 మొబైల్ ఛార్జర్లు, మావోయిస్టు సాహిత్యం, మావోయిస్టు యూనిఫాంలు, రక్ బ్యాక్ లు, నూనె, సబ్బులు , స్టీల్ కంటైనర్లు వంటి ఇతర పదార్థాలు ఉన్నాయి.

## రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంచాలి



(మొదటి పేజీ తరువాయి...)

వాహనాలను నడిపినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తేనే సురక్షితంగా ప్రయాణం కొనసాగించవచ్చని సూచించారు. జిల్లా ఎస్పీ అర్రైవ్, అలైన్ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. అధికారులు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలకు అవగాహన కల్పించే విధానంగా 'ట్రాఫిక్ రూల్స్ పాటిధం రోడ్డు ప్రమాదాలు నివారిద్దామని పలు సూచనలు చేశారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, లైన్ డిసిప్లిన్ పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అనంతరం వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించి, అర్రైవ్, అలైవ్ అంటే ఇంటి నుండి సురక్షితంగా వెళ్లి, సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ హసీనా, డిపో ఇన్చార్జి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్





(మొదటి పేజీ తరువాయి...)

ఈ మెగా క్యాంపు ఉద్దేశించి మాట్లాడుతూ పాల్వంచ ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యశాల మేనేజర్ దేవి శంకర్రావు ఆధ్వర్యంలో సిబ్బందితో లింగాపురం పాడు గ్రామంలో ఐ క్యాంపు ఏర్పాటు చేసి చర్ల మండలం లో ఉన్న ప్రజలకు కంటి పరీక్షలు చేసి మెరుగైన మందులు ఇవ్వటం జరిగింది అని అన్నారు . కొయ్యూరు ఆస్పటల్ నుండి హోమియోపతి డాక్టర్ గుండెపూడి పూజ రోగులకు మెరుగైన వైద్యం అందించి సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియోపతి మందులను ప్రజలకు అందించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మల్లారపు శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్ కి పోకుండా ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని ఇక్కడ మెరుగైన వైద్యం మందులు అందిస్తున్నామని ఆయన అన్నారు . చర్ల సబ్ ఇన్స్పెక్టర్ కేశవ్ మాట్లాడుతూ చర్ల మండల ప్రజలు ఈ మెగా హెల్త్ క్యాంప్ ని ఉపయోగించుకొని మెరుగైన వైద్యం పొందాలని ఆయన సూచించారు. ఈ మెగా క్యాంప్ ఏర్పాటుచేసిన యువతకి అట్లాగే భద్రాచలం జడ్జి శివ నాయక్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన లింగాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోత్ మంగ కొత్తపల్లి సర్పంచ్ గంప నాగలక్ష్మి కొంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చార్నీల్ అశోక్ లింగాపురం ఉపసర్పంచ్ తడికల్ నరేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గత నాలుగు రోజులుగా నిద్రాహారాలు మానేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లింగాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి బానోతు నరసింహారావు, కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్య శరత్ కొంపల్లి కార్యదర్శి బైరెడ్డి నవీన్ కుమార్ లాయర్ పరిటాల సంతోష్ కు ధన్యవాదాలు తెలియచేసారు .ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబేద్కర్ తిరుమల రాజు ఆవులూరి సత్యనారాయణ పేరాల బండారు రమేష్ సాధనపల్లి సతీష్ సంధ్య శారద బండ రామ లక్ష్మణ్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్





**చర్ల, జనవరి 24:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం భట్టిగూడ గ్రామంలో ఐజీ (సీజీ సెక్టార్) శ్రీ షాలిన్, డీఐజీ (ఆప్స్ రేంజ్ కొంటా) శ్రీ రాజేష్ పాండే, 151 బీఎన్ సీఆర్పీఎఫ్ కమాండెంట్ శ్రీ రాజీవ్ కుమార్ సమక్షంలో అత్యంత ప్రభావవంతమైన సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ (సీఏపీ)ను నిర్వహించారు.ఈ సందర్భగా పాఠశాలకు వెళ్లే పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్‌లు స్టేషనరీ పంపిణీ చేసారు .అంగన్‌వాడీ అభివృద్ధికి స్వచ్ఛమైన తాగునీటికై వాటర్ ప్యూరిఫైయర్ స్టోరేజ్ ట్యాంక్‌ను బహుమతిగా ఇచ్చారు. గ్రామ సంక్షేమానికై చీరలు, లుంగీలు, దుప్పట్లు, చెప్పులు, నీటి ట్యాంకులు, క్రికెట్ కిట్, వాలీబాల్‌లు రోజువారీ ఉపయోగకారణాలను అందించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాన్ని తమ మారుమూల కుగ్రామానికి – ఒకప్పుడు మావోయిస్టుల కోటగా ఉన్న – మొదటిసారిగా తీసుకువచ్చినందుకు సి ఆర్ పీ ఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.అదనంగా ఈ యూనిట్ గ్రామాన్ని ప్రధాన రహదారికి అనుసంధానించే కీలకమైన రహదారిని నిర్మించడంలో స్థానిక అధికారులకు చురుకుగా సహాయం చేస్తోంది అని ఇది కనెక్టివిటీ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది అని అధికారులు అన్నారు .

## సిఆర్పీఎఫ్ 81 బెటాలియన్ వ్యాసరచన పోటీలు





**చర్ల , జనవరి 24: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం సి ఆర్ పీ ఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యనారాయణపురం ప్రాథమిక పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కమాండెంట్ శ్రీ ముఖేష్ కుమార్ సింగ్ (81 బెటాలియన్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనవరి 26 జాతీయ పండుగ యొక్క చారిత్రక రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి ఆయన విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. తన ప్రసంగంలో విద్యార్థులు చదువుతో పాటు వివిధ సృజనాత్మక సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ రాజా సింగ్ తోమర్, డాక్టర్ ఫైజీ, డాక్టర్ దామోదర్ సింగ్ (మెడికల్ ఆఫీసర్), ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్ సింగ్ ఇతర సి ఆర్ పీ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార అండదండలతో అక్రమ కేసులు




**టేకులపల్లి,జనవరి24,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం లోని కొత్తతండా (పీ) గ్రామానికి చెందిన కొందరిపై అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి అధికార బలంతో అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులు గురి చేస్తున్న ట్లు సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి రాథోడ్ తెలిపారు.శనివారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో బాధితుల తోక లిసి ఆయ న మాట్లాడాతూ టేకులపల్లి మండలంలోని కొత్తతండా (పీ) గ్రామంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల్లో అదే గ్రామ అధికార పార్టీకి చెందిన భూక్య సరిరామ్ పోలీసులతో అన్యాయంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గ్రామంలో ఓ కుంటుంబం ఇంటికి వెళ్లి వారిని కొట్టి మరలా వారిపైనే కేసులు పెట్టించిన ట్లు తెలిపారు.ఓ మహిళ పురుగుల మందు తాగి మరణిస్తే మృతి కారణాలు తెలుసుకోవ డానికి పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుకు వెళ్తే వారిపైనే దాడి చేశాడన్నారు.ఓ కుటుంబం పండుగకు ఊరు వస్తే కుటుంబీకుల మధ్య చిన్న గొడవ జరిగితే ఇరువురు మధ్య కేసులు పెట్టించి ఇబ్బందులు పెట్టించాడన్నారు. పదో తరగతి విద్యార్థి ఇంటికి వస్తుంటే తన తాతను తిడితే ఎందుకు తిడుతున్నామని పశ్నించినందుకు గాయాల య్యేలా కొట్టాడు.అధికార బలంతో కేసులు అన్యాయంగా పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వెల్ల డించారు. పోలీసులు కేసులను పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని,అధికార పార్టీ చెందిన నాయకులు చెప్పింది విని,తిరిగి తమపైనే కేసులు నమోదు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా నాయ్యం జరగడం లేద ని,ఆక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న ట్లు తెలిపారు. బాధితులు భూక్య లక్ష్మీ, భూక్య బాలాజీ,మాలోత్ చందు, భూక్య భాను ప్రకాష్, భూక్య పద్మ, భూక్య సునీత,బానోత్ కళ్యాణ్,బాసతో మహేష్,భూక్య గణేష్,భూక్య ఉత్తేజ్,భూక్య రాంచరణ్, భూక్య రాజేష్,భూక్య బాలజీ పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,జనవరి24,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రలోని గ్రంథాలయాన్ని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం ఉదయం సందర్శించినారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గ్రంథాలయ నూతన భవనమును మంజురు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రంథాలయానికి పదివేల రూపాయలు బీరువా ఇప్పించిన బానోత్ సంజయ్ నాయక్ కీ గ్రంథాలయ పాలకుడు నాగన్న ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలకు 8 సంవత్సరాలగా అంతరాయం

- **వినియోగదారులకు తప్పని ఇబ్బందులు**

**టేకులపల్లి,జనవరి24,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల బోడు గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సేవలకు 8 సంవత్సరాలుగా అంతరాయం ఏర్పడింది. శనివారం బోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ పోదెం స్వరూప మాట్లాడుతూ బోడు గ్రామపంచాయతీ పరిధిలోని పరిసర గ్రామాలలో ప్రభుత్వానికి సంబంధించిన మొబైల్ నెట్వర్క్ బిఎస్ఎన్ఎల్ గత ఎనిమిది సంవత్సరాలుగా మా గ్రామానికి సేవలందించడంలో విఫలమైందని ఆమె తెలిపారు. పలుమార్లు బిఎస్ఎన్ఎల్ సంబంధిత అధికారులకు తెలియపరచిన పట్టించుకున్న నాధుడే ఆమె ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ నెట్వర్కు సంబంధిత సేవలు అందించకపోవడం మాకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆమె తెలిపారు.ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ సేవలందించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**ఇల్లెందు టౌన్, జనవరి 24, ప్రజాజ్యోతి:** చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ఇల్లందు బీసీ జేఏసీ చైర్మన్ దండ రామచందర్ అన్నారు. శనివారం పట్టణంలోని 3,4,5,6,7 వార్డులలో బహుజన చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో బిసి ల ప్రాధాన్యత పెరగాలని, త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిసి అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. బిసిలు రాజకీయ, ఆర్ధిక అసమానతలు ఎదుర్కొంటున్నారని వారందరిని చైతన్య పరిచి సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చి దిద్దటమే లక్ష్యమని పేర్కొన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలలో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు బిసి రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీలో ఉండే బిసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బహుజనులు ఉన్నప్పటికీ ఓటు బ్యాంకుగానే ఉండి పోతున్నారని, మనం ఐక్యంగా ఉంటే శాసించే




స్థాయికి ఎదుగుతామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీను, కోడి రాజేందర్, మామిడి శివ, మునాఫ్, బండి సతీష్, కోర్లపాటి కిరణ్, లక్ష్మణ్, శేషు, విక్కీ, గోపి, పలువురు బిసి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## 19వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా సరస తారాభాయి పోటి



**ఇల్లెందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** ఇల్లందు పురపాలక ఎన్నికల్లో 19వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా సరస తారాబాయి పోటీలో ఉంటున్నట్లు శనివారం తెలిపారు. 19వ వార్డు జనరల్ మహిళకు రిజర్వు కావడంతో స్థానికంగా ఉంటున్న తమకే ప్రజలు మద్దతు తెలుపుతున్నట్లు అందుకు బస్తి వాసులందరూ పోటీలో ఉండాలంటూ కోరుతున్నట్లు కౌన్సిలర్ అభ్యర్థి సరస తారాబాయి తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరు వార్డులో ఉంటున్నారని స్థానికంగా లేకపోవడంతో బస్తీ ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు ఇతర వార్డులకు వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని స్థానికంగా ఉండేవారిని గెలిపించుకుంటామని బస్తివాసులు సమావేశంలో తెలిపారు.

## కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు



**చర్ల, జనవరి 24:(ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో శనివారం చర్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భారతరత్న కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల కమిటీ సభ్యులు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కర్పూరి ఠాగూర్ సమాజానికి చేసిన సేవలు ఆదర్శనీయమని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు, కార్యదర్శి, రాష్ట్ర–జిల్లా స్థాయి నాయకులు, సంఘ సభ్యులు , రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవరావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోరింట్ల వెంకటేశ్వరరావు ,మండల కమిటీ అధ్యక్షుడు తోటపల్లి రమణ ,గౌరవ సలహాదారులు తోటపల్లి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి గోరింట్ల శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీను, చక్రవర్తి ,మహిళ లీడర్ పంబి కుమారి, సీనియర్ నాయకులు తోటపల్లి రాంబాబు, సంఘ సభ్యులు ముక్కాల శివ ,కుమ్మరి కుంట్ల రమేష్ ,ఫిలిప్స్ కిట్టు , తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధాలు పేలుడు పదార్థాల స్వాధీనం



**చర్ల, జనవరి 24:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో నక్సలైట్ల వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా భద్రతా దళాలు నక్సలైట్లపై భారీ విజయాన్ని సాధించాయి. సంయుక్త ఆపరేషన్‌లో, సైనికులు నక్సలైట్లు పెద్ద సంఖ్యలో దాచిపెట్టిన ఆయుధాలు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాధీనంలో పోలీసు బలగాల నుండి దొంగిలించబడిన ఒక రైఫిల్ కూడా ఉంది.ఈ ఆపరేషన్‌ను జిల్లా పోలీసు దళానికి చెందిన ఈ –30 ఆపరేషన్ బృందం సి ఆర్ పీ ఎఫ్ సంయుక్తంగా నిర్వహించాయి. లొంగిపోయిన నక్సలైట్లను విచారిస్తున్న సమయంలో భద్రతా దళాలు ఈ సమాచారాన్ని పొందాయి. లొంగిపోయిన నక్సలైట్లు అందించిన రహస్య స్థావరాలపై దళాలు దాడి చేసినప్పుడు, పెద్ద మొత్తంలో ప్రాణాంతక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లాలోని మూడు సున్నితమైన ప్రాంతాలైన పీపర్చెడి, కమర్భాడి, మెయిన్‌పూర్‌లోని కుకరార్ అడవిలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయి, అక్కడ ఆయుధాలు పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నాయి

స్వాధీనం చేసుకున్న ఆయుధాలు సామగ్రి:

ఒక దోచుకున్న రైఫిల్ (ముందుగా పోలీసు బలగాల నుండి తీసుకోబడింది)

ఒక దేశీయంగా తయారు చేసిన పిస్టల్ 12 బోర్ కార్ట్రిడ్జ్‌ల 31 రౌండ్లు 43 డిటోనేటర్లు (పేలుడు పదార్థాలకు ఉపయోగిస్తారు) పెద్ద సంఖ్యలో గుళికలు ఇతర రోజువారీ ఉపయోగ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసు అధికారులు లొంగిపోయిన నక్సలైట్ల సమాచారం ఆధారంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ వల్ల నక్సలైట్ కుట్రను భగ్నం చేసింది అని ప్రస్తుతం ఈ ప్రాంతంలో శోధన కార్యకలాపాలు ముమ్మరం చేయబడ్డాయి అని అధికారులు అన్నారు.

# ఏరియా లో ఉత్తమ కార్మికులు, అధికారులు ఎంపిక...

**కొత్తగూడెం సింగరేణి, జనవరి 24 – ప్రజాజ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను (సెంట్రల్ ప్రోగ్రాం) కు ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు ఎంపికయ్యారు. ఉత్తమ ఉద్యోగిగా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే ఓసి ఎంపిక అయ్యారు. గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా 1) కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతిఖని, 2) వళ్యాల సాంబ మూర్తి , కోల్ కట్టర్, పద్మావతి ఖని, 3) ఎం. రామ కృష్ణప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికే కోల్ మైన్స్, 4) చిల్లపల్లి. రామకృష్ణ, సర్వేయర్, వికే కోల్ మైన్స్ 5) కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి 26.01.2026న రుద్రంపూర్ ప్రొ. జయశంకర్ స్టేడియం నందు ఉదయం 09.30గంటలకు జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతుల మీదుగా సన్మానం జరగనుంది. కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు కి, ఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే ఓసి గారికి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ సన్మానం చేస్తారు.



కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతి ఖని



వళ్యాల సాంబమూర్తి, కోల్ కట్టర్, పద్మావతి ఖని



ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికే కోల్ మైన్స్



చిల్లపల్లి రామకృష్ణ, సర్వేయర్, వికే కోల్ మైన్స్



కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాన్వేయర్ ఆపరేటర్, ఆర్. సి. హెచ్.పి



బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే కోల్ మైన్స్